# ఓ వర్షం రాత్రి

**జలూరి మల్లికార్జునరావు**

నేను బి.కాం. చదివే రోజుల్లో కావ్యంగా నా జీవితంలో ప్రవేశించింది గీత! బ్రహ్మదేవుడు ప్రత్యేకంగా ఈమె బొమ్మను తయారుచేసి ప్రాణం పోశాడా, అనిపించక మానదు ఈమెను చూస్తే! ఎర్రగా, ముద్దుగా బొద్దుగా ఉన్న గీత ఎవరినైనా ఇట్టే ఆకర్షించగలదు. అంతెందుకు, సరస్వతీదేవి గనుక ఈమెను చూస్తే, తప్పకుండా బ్రహ్మతో తగవుకు దిగేది. తనకంటే అందంగా సృష్టించాడన్న అసూయతో! అటువంటి అపరంజి బొమ్మ మా కాలేజీలోకి అడుగు పెట్టడంతోనే మగాళ్ళ చూపులన్నీ పడ్డాయి. స్వతహాగా బుద్ధిమంతుడనయిన నేను కూడా ఈమెను చూసి ముగ్ధుడనయ్యాను. గీత రోజూ కాజికి ఏ డ్రస్‌లో వస్తుందీ? ఏ డ్రస్ గీతకు నప్పుతుంది. మెడలో ఏ గొలుసు వేసుకుంది? మొదలైన వేడివేడి చర్చలన్నీ మా వాళ్ళందరిలో జరిగేయి. నేను మాత్రం వీటన్నింటికీ అతీతంగా నా లోకంలో నేను ఉండేవాడ్ని! అవును మరి! నేను మొదటి నుంచీ పుస్తకాల పురుగని, ప్రతి క్లాసులోనూ ఫస్ట్ తెచ్చుకోవడం నాకు ఫస్ట్ నుంచి అలవాటు. ఇంటర్‌మీడియట్ ఎంతో ఇంట్రెస్ట్‌గా చదివి కాలేజీ ఫస్ట్ తెచ్చుకున్నాను. డిగ్రీకూడా ఫస్ట్ క్లాస్‌లో పాసవాలని నా కోరిక. ఆ ధ్యేయంతోనే నేను పెద్దగా ఎవరితోనూ కలిసేవాడ్ని కాను.

మా నాన్నగార్కి ఏకైక సంతానం కావడంలో నా పట్ల మరింత ప్రేమను కనపర్చేవారు. నేను కష్టపడి చదివే వాడిని. కాబట్టే నేను ఏది కావాలన్నా కాదనేవారు కాదు. అందులో నేను ఏ చెడు అలవాట్లకు బానిసగా కాకపోవడం ఓ ప్లస్ పాయింట్ అయింది. ఇంటి నుంచి రోజూ కాలేజీకి వెళ్ళడానికి నాకు స్కూటర్ కూడా కొనిపించారు. మా తాతగారు సంపాదించిన ఆస్తి ఉండడంతో, మా నాన్నగారు కూడా ఓ గవర్నమెంట్ ఆఫీసులో చిన్నసైజు ఆఫీసర్ కావడంతో నా జీవితానికి ఏ లోటూ లేదు.

చదువులో 'గీత' కూడా నాతో పోటీపడేది. ఒకోసారి ఫస్ట్ ఆమె వస్తే, సెకండ్ నేను వచ్చేవాడ్ని. లెక్చరర్లు కూడా అనేవారు— నాకు సరైన పోటీ తగిలిందని. మా కాలేజీకి గీతతో మాట్లాడే మొగాడ్ని నేనే కాబట్టే, నన్ను చూసి కొందరు ఈర్ష్యపడ్డారు. అది వాళ్ళ దురదృష్టం, గీత నా మనసులో నిలవసాగింది.

ఒకసారి జ్వరం రావడంతో నేను రెండు రోజులు క్లాసులకు వెళ్ళలేకపోయాను. రోజూ గీతా గురించే ఆలోచించేవాడ్ని. క్లాసులో ఏం నోట్స్ చెప్పారో? గీత వాటిని చదివి నా కంటే ఫస్ట్ ర్యాంకు తెచ్చుకుంటుదేమోనని నా బెంగ! మూడవ రోజు గీత మెరుపు మెరిసినట్లు మా ఇంటికి వచ్చింది. నాకు ఆశ్చర్యమేసింది. కళ్ళు నులుపుకుని చూశా! అవును వచ్చింది గీతే! సరాసరి నా దగ్గరకు వచ్చి, "ఏమిటి మధూ రెండు రోజులుగా క్లాసులకు రావడం లేదు. జ్వరం తగిలిందని విన్నాను. నిజమేనన్నమాట" అంటూ కంట తడి పెట్టుకుంది. నా మనసు చలించిపోయింది. నా మీద కూడా గీత మనసులో ప్రేమ వున్నదనీ గ్రహించాను. "ఏముంది, మామూలు జర్వమే. రెండు రోజుల్లో తగ్గుతుందని డాక్టరు చెప్పారు" అన్నాను. "ఏమిటో మధూ! నన్ను చూడకుండా ఉండలేకపోయాను. ఈ రెండు రోజులు రెండు యుగాలుగా గడిచాయంటే నమ్ము! ఈ రోజు కాలేజీకి వెళ్ళి నువ్వు రాలేదని తెల్సి సరాసరి ఇక్కడికి వచ్చేశాను" అని చెప్పింది. గీత నాతో మాట్లాడుతుంటే మా నాన్నగారు వచ్చారు. గీతని పరిచయం చేశాను. "మీ నాన్నగారి పేరేమిటమ్మా!" అని అడిగారు. గీత చెప్పింది "ఓ! రాయల సుబ్రమణ్యంగారా, మీరు ఇది వరకు విజయనగరంలో ఉండేవారు కదూ" అడిగారు నాన్నగారు. "అవునంకుల్! నా చిన్నప్పుడు విజయనగరంలో మా నాన్నగారు బ్యాంకులో చేసేవారు" చెప్పింది గీత. "అయితే మీ నాన్నగారు నాకు పరిచయమే నమ్మా అంటూ మా అమ్మగారు అందించిన కాఫీ పుచ్చుకుని వెళ్ళిపోయారు. ఆ తర్వాత గీత మా అమ్మగారితో చాలా సేపు మాట్లాడి, ఈ రెండు రోజుల్లో కాలేజీకి చెప్పిన నోట్స్ నాకిచ్చి రేపు మళ్ళీ వస్తానంటూ వెళ్ళిపోయింది. అప్పుడు అనిపించింది నాకు, గీతతో నేను పీకల లోతు ప్రేమలో పడ్డానని, ఆ రాత్రంతా గీత గురించే ఆలోచిస్తూ గడిపాను. ఎప్పుడు తెల్లవారుతుందా, గీతా ఎప్పుడు వస్తుందా అని. ఆలోచిస్తూ తెల్లవారుఝామున నిద్రలోకి జారాను. గీత మా ఇంటికి వచ్చి వెళ్ళిందన్న సంగతి తెల్లవారే సరికి కాలేజీలో తెలిసిపోయింది. ఇంకేముంది? మరుసటి రోజు గోడలపై మా ఇద్దరి పేర్లు, తాటికాయంత అక్షరాలతో పబ్లిసిటీ ఇచ్చారు. ఈ సంగతి గీత నాకు చెబితేనే తెలిసింది. కొద్దిగా బాధవేసింది. అదీ క్షణం సేపే!

గీతతో ప్రేమలో పడటం వల్లనో ఏమో నా జ్వరం నాలుగు రోజులకల్లా తగ్గుముఖం పట్టింది. అయిదోరోజు నేను పత్యం తీసుకుని కాలేజీలో అడుగు పెట్టడంతో నా ఫ్రెండ్స్ అందరూ నాకు బ్రహ్మరథం పట్టారు. యు ఆర్ లక్కీ ఫెలో! అని ఒకడంటే, యు ఆర్ గ్రేట్ రా! అని ఇంకొకడు, పార్టీ ఇవ్వాల్సిందే అంటూ పట్టుబట్టారు. వాళ్ళందర్నీ తృప్తి పరచడం కూడా ఒకందుకు మంచిదే అనుకుంటూ వాళ్ళందరికీ ఆ సాయంత్రం గ్రాండ్‌గా పార్టీ ఇచ్చాను.

ఒకరోజు సాయంత్రం పార్కులో గీత ఒడిలో నా తల పెట్టుకుని పడుకున్నాను. గీత నా జుట్టులోకి వేళ్ళుపోనిచ్చి అల్లరి చేస్తూ! "మధూ మన పెళ్ళెప్పుడు?" అడిగింది. ఇంతలో దూరంగా వెళ్తున్న సాధువుని చూపిస్తూ "ఆయన్ని అడుగుదాం!" అని లేచి కూర్చుని సాధువుని పిలిచాను. "అబ్బ! వద్దులే మధూ! ఈ జాతకాల గురించి నాకు నమ్మకం లేదు. ఏదైనా మంచి చెపితే సంతోషిస్తాను. చెడు గురించి చెప్తే


రనుకో! ఎప్పుడో జరగబోయే దానిని ఇప్పటి నుంచే బాధపడతాం! పైగా వాటిని తొలగిస్తామంటూ ఏవో మంత్రతంత్రాలు, పూజలు వేయాలని చెప్పి డబ్బు గుంజుతారు. ఏదీ ఎట్లా జరగాలని వుంటుంది అట్లా జరుగుతుంది" అంది.

ఈ లోపు సాధువు మమ్మల్ని సమీపించాడు. నేను గీతను మరింత ఉడికించాలని ఉద్దేశంతో స్వామీజీ మా ఇద్దరికీ వివాహం ఎప్పుడు అవుతుంది? అని నా చేతిని ముందుకు చాపాను. సాధువు మా వంక చూస్తూ— "చూడు బాబూ నేను జాతకాలు చెప్పేవాడ్ని కాదు. అయినా నాకు జ్యోతిష్యం తెలుసు. నేను నీ చేయి చూసి జాతకం చెప్పే పని లేదు. నీ ముఖం చూసి నుదుటి రాతను చదవగలను. నీకు కళ్యాణయోగం ఉంది కానీ మధ్యలో కొన్ని తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని నెగ్గగలిగితే నీకు వివాహయోగం ఫలప్రదమవుతుంది" అని చెప్పి నేను ఆగమన్నా వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు.

అప్పుడు గీత అందుకుంది— "చూడు మధూ నేనెంత చెప్పినా వినకుండా ఆ సాధువుని పిల్చి జాతకమంటూ సరదా పడ్డావు. ఏమి చెప్పాడు కొన్ని. భయాలు మనకు పెట్టి తన మానాన తను వెళ్ళిపోయాడు. అయినా ఇలా ముఖం చూసి జాతకం చెప్పేవాళ్ళని నేనింత వరకూ చూడలేదు. చదువుకున్న మనలాంటి వాళ్ళు కూడా ఈ జాతకాలను నమ్మబట్టే ఈ దొంగ స్వాముల ఆటలు సాగుతున్నాయి. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేద్దాం! మన మూడ్ అంతా పాడు చేశాడు. ఏవైనా సరదాగా కబుర్లు చెప్పు మధూ" అంటూ నా ఒడిలో పడుకుంది. నేను కూడా ఆ సంగతి మర్చిపోయి గీతతో, హాయిగా సరదాగా, చిలిపిగా కబుర్లు చెప్పుకుంటూ చీకటి పడేదాకా గడిపాను. స్వామీజీ చెప్పిన మాటలు నా జీవితంలో నిజమవుతాయని తెలియని నేను ఆ రాత్రి హాయిగా నిద్రపోయాను.

గీతతో నా సరదాలు. షికారు పెరిగాయి. ఇద్దరం ఒకరిని విడిచి, మరొకరు ఉండలేకపోయినంతగా దగ్గరయ్యాం! ఒకరోజు కాలేజీ విడిచాక మాటల్లో చెప్పింది గీత. "మన సంగతి మా ఇంట్లో, తెలిసింది మధూ! నాన్నగారు మా అమ్మగారితో అంటుంటే విన్నాను. గోపాలరావుగారు మంచివారు వాళ్ళు ఒప్పుకుంటే మధు, గీతల పెళ్ళికి నాకు అభ్యంతరం లేదు, పైగా కుర్రవాడు బుద్ధిమంతుడు, బ్రిలియంట్. మన గీతకు తగిన వాడు అన్నారను. అంతే ఆ మాటలు విన్నప్పటి నుంచి నిన్ను ఎప్పుడూ కలుసుకుని ఈ విషయం చెప్తామా అని ఒకటే ఆతృత! అంటూ నా స్కూటర్ మీద కూర్చుని— ఇక పోనీ ఈ రోజు ఏదైనా మంచి పిక్చర్ చూసి ఇంటికి వెళదాం!" అంది.

"మా ఇంట్లో, మీ ఇంట్లో మన పెళ్ళికి ఏమీ అభ్యంతరం లేదు. మనం చాలా అదృష్టవంతులం. లైలా— మజ్నూ ప్రేమ కథలా కాకుండా మనం ప్రేమించి పెళ్ళి చేసుకుంటున్నాం!" అంటూ థియేటరు వైపు నడిపించాను. సినిమా హాల్లో అల్లరి చేస్తున్న నా చేతులను, పెదాలను అడ్డుకో



లేదు గీత. ఇంటర్ వెల్‌లో అంది "ఛీ! బుద్ధిమంతుడవి అనుకున్నాను గానీ ఇంత 'పోకిరి' అనుకోలేదని.' 'అప్పుడే ఏమయింది? పెళ్ళి అయిన తర్వాత చూపిస్తా నా తడాఖా!' అన్నాను. గీతకు తన ఇరవై సంవత్సరాల జీవితంలో చూడని ఎన్నో అనుభవాలు ఈ రోజు అనుభవంలోకి వచ్చాయి. థియేటర్‌లో 'శుభం' పడింది. ఛీ వెధవ సినిమా అప్పుడే అయిపోయిందే! "ఇదేమన్నా పౌరాణిక సినిమా అనుకున్నావా? మూడున్నర గంటలు ఉండడానికి? నడువ్!" అంటూ ముందుకు దారి తీసింది.



## గుడ్లు వద్దు!

దిలీప్ కుమార్‌కి తిండి విషయంలో మంచి అభిరుచి. షూటింగ్‌కి వెళ్ళే దారిలో ఏ హోటల్‌లో ఏది బావుంటుందో తెలుసుకుని మరీ తినేవాడు. ఇక ఔట్‌డోర్ షూటింగ్స్ విషయానికొస్తే రోడ్డు ప్రక్కనుండే ఏ 'ధాబా' హోటల్లో ఏముందో ఏది బావుంటుందో తెలుసు. షూటింగ్ నుంచి ఇంటికి వచ్చిన తరువాత డజను గుడ్లు తినేవాడట. డాక్టరాయన్ని గుడ్లు తినడం మానెయ్యమని చెప్పగా మానేశాడట.

వర్షాకాలం కావడం మూలానా మబ్బు దట్టంగా పట్టి ఉంది. స్కూటర్ స్టాండ్ వేసి వెళుతుంటే సన్నగా చినుకులు రాలసాగాయి. అమ్మో వర్షం వస్తోంది. త్వరగా వెళ్ళిపోదామంటూ తొందర చేసింది గీత! వర్షంలో తడిస్తేనే మజా అంటూ చిలిపిగా కన్ను గీటాను. పాడు నీకెప్పుడూ అదే ధ్యాస అంటూ స్కూటర్ వెనుక కూర్చుంది. సన్నగా పడుతున్న వర్షం పెరిగి పెద్దదయింది. వర్షానికి తోడు గాలి కూడా బలంగా వీయసాగింది. వెనుక కూర్చున్న గీత నన్ను బల్లిలా అంటుకుపోయింది. నాకు ఈ అనుభవం ఎంతో వింతగానూ, సుఖంగానూ ఉంది. హెడ్ లైట్ కాంతిలో దారేమో కనిపించడం లేదు. ఒకటి అరా ఎదురుగా వచ్చే వాహనాలు చాలా దగ్గరకు వచ్చేదాకా కనిపించడం లేదు. ఒక లారీ ప్రక్క నుంచి దూసుకుపోవడంతో కెవ్వున అరిచింది గీత. ఇక వర్షంలో వెళ్ళడం మంచిది కాదనుకొని ఒక చెట్టు క్రింద ఆపాను. కొంచెం వర్షం తగ్గాక వెళదాం గీత అంటుంటే కరెంటు పోయింది. చీకటి అందులోనూ వర్షం రాత్రి జన సంచారం లేదు. కొద్దిగా చలిగా వుంది. మెల్లగా గీతను సమీపించాను. వర్షం వల్ల తడిసిన నేల అంతా వాసనను వెదజల్లుతోంది. వర్షంలో తడిసిన గీత అందాలు నాలో ఉద్రేకాన్ని కలిగించాయి. రెండు చేతులతో గీతను చుట్టేశాను. ముందు అభ్యంతరం పెట్టినా తర్వాత ఏమనుకుందో గానీ నాకు సహకరించింది. ఆమె క్రింది పెదవి నా రెండు పెదాల మధ్య కరిగిపోతుంది. నా చేతులు ఆమె వంటి మీద నాట్యం వేయసాగాయి. ఆమెను ఐక్యం చేసుకోవాలన్న నా కోరిక నాలో విజృంభించింది. ఆమెను అందుకు సిద్ధం చేయసాగాను. వర్షం, చీకటి, చలి, అందులోనూ కాబోయేవాడ్ని కావడంతో నా ప్రయత్నానికి గీత లొంగిపోయింది. తీయని సుఖాలతో మా శరీరాలు కాలిపోతున్నాయి. ఇంకా సేపట్లో స్వర్గలోక ప్రవేశం అవుతుందనుకునే లోపు విసురుగా నన్ను త్రోసివేసింది గీత! తుళ్ళిపడ్డాను నేను. వద్దు మధూ ప్లీజ్! పెళ్ళయ్యేదాకా మనకు తొందరెందుకు? నేనెప్పుడు నీ సొత్తునే! నువు ఏది అడిగినా కాదనను. ఈ ఒక్కటే తప్పు! నన్ను అర్థం చేసుకో అంటూ ముడుచుకొని కూర్చుంది. స్వర్గంలోంచి నరకంలోనికి జారినట్లయింది నా పరిస్థితి. గీత ఒక్కసారి! ఇంకెప్పుడూ అడగను అంటూ బలంగా కౌగిలికి తీసుకున్నాను. గీత ప్రతిఘటించసాగింది. నీకు నేను సపోర్టు అంటూ వర్షం పెద్దగా కురవసాగింది. నా పశుబలం ముందు గీత ఓడిపోయింది. ఇంతలో కరెంటు వచ్చింది. ఇక నా పని అయిపోయిందన్నట్లుగా వర్షం తగ్గుముఖం పట్టింది. అప్పుడొచ్చాను నేను ఈ లోకంలోకి! రెండు చేతులతో ముఖం కప్పుకొని మౌనంగా రోదించసాగింది గీత.

ఎంతపని చేశాను? ఏనాడూ హద్దులు దాటి ప్రవర్తించని నేను ఈ రోజు ఎందుకలా చేశాను? అమాయకంగా నన్ను నమ్మి నా వెంట సినిమాకు వస్తే, నేను చేసిన పనేమిటి? ఇంత చదువు చదివి ఎలా మృగంలా ప్రవర్తించాను? నా పాపానికి ప్రాయశ్చిత్తం లేదు. రేపే గీతను నా దానిగా చేసుకుని ఈ మచ్చను పోగొడతాను. నా మనసులోని మాట గీతకు చెప్పాను. మౌనంగా వెనుక కూర్చుని రోదిస్తూనే వుంది. నేనెంత చెప్పినా నా మాట వినడం లేదు. వాళ్ళింటికి కొంచెం దూరంలో ఆమెను డ్రాప్ చేసి రేపు కాలేజీలో శరణు కోరదామనుకొని ఇంటికి వెళ్ళిపోయాను. తెల్లవారింది. ఉదయాన్నే నాన్నగారు నిద్రలేపి! ఒరేయ్ మధూ! మీ తాతగార్కి సీరియస్‌గా వుందట. వెంటనే వైజాగ్ వెళ్ళి చూసిరా! మరీ సీరియస్‌గా ఉంటే నేనూ, మమ్మీ వస్తాం. వెంటనే బయలుదేరు అంటూ బయలు దేరతీసారు. గీతకు క్షమాపణలు చెప్పి ఆమె మెడలో మూడు ముళ్ళు వేద్దామన్న నా కోరిక తాత్కాలికంగా వాయిదా పడింది. స్నానం చేసి స్కూటర్ తీసుకొని వెంటనే బయలుదేరాను.

వైజాగ్‌లో తాతగార్కి జబ్బు తగ్గుముఖం పట్టడంతో రెండు రోజులు ఉండి తిరిగి ఇంటికి బయలుదేరాను. 70 కి.మీ స్పీడ్‌తో వెళుతున్న నేను 100 కి.మీ స్పీడులో ఆ రోజు రాత్రి జరిగింది గుర్తుకు తెచ్చుకుంటూ బండి నడుపుతున్నాను. నాకు తెలియదు ఈ రోజుతో నా జీవితం మలుపు తిరుగుతుందని. నేను ఊహించని సంఘటనలు నా జీవితంలోకి ప్రవేశించాయి. అప్పటి నుంచి నా కథ మలుపు తిరిగింది.

నేను వైజాగ్ నుంచి ఎలా తిరిగి వచ్చానో నాకే తెలియదు. ఊళ్ళోకి రాగానే ముందు మా ఇంటికి వెళ్ళకుండా గీతా వాళ్ళింటికి వెళ్ళాను. నన్ను అక్కడ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం నన్ను ఎవరూ గుర్తించను కూడా లేదు. నాకు తెలిసిన ఒకళ్ళిద్దరు నన్ను తప్పించుకు తిరిగినట్లనిపించింది. నేను ఏమడిగినా కూడా వాళ్ళు సమాధానం చెప్పకుండా, నా వేపు కూడా చూడటం లేదు. పెళ్ళి జరిగిందన్నట్లుగా తోరణాలు కట్టి వున్నాయి. కొంపదీసి గీత జరిగింది వాళ్ళ నాన్నగారితో చెప్పి తన మనసు మార్చుకోలేదు గదా! బుద్ధిమంతుడనుకున్న కుర్రవాడు తొందరపడడంతో వాళ్ళ నాన్నగారు వేరే పెళ్ళి జరిపించారా? నా ఆలోచనలు పరిపరి విధాల పోసాగాయి. నాలో నేను ఎంత కుమిలిపోయానో ఎవరికీ తెలియదు. నేను ఆ ఇంట్లో ఎటు తిరిగినా ఎవరూ అభ్యంతరం పెట్ట

లేదు. ఎందుకని? ఇంతలో గీత వాళ్ళక్క వాళ్ళు డాడీతో చెపుతోంది.

"డాడీ పెళ్ళి బాగా జరిగింది కదా డాడీ, మధుకం టే కుర్రవాడు అందగాడు, పైగా జాబ్ హోల్డర్! మూడు నిద్రలకు వస్తారు కదా ఆ ఏర్పాటు చూడాలంటూ వెళ్ళిపోయింది. నా మనసు కలుక్కుమంది. రానీ ఈ సంగతేమిటో గీతతోనే తేల్చేద్దాం! నన్ను ఎంతగా ప్రేమిం చింది? అయినా నేను చేసిన తప్పేమిటి? కాబో యే భార్యేగా అన్న ధైర్యంతోనే దగ్గరయిందీ! దానికి ఇంత పెద్ద శిక్షా? ఇంటి ముందు గీత, వాళ్ళ ఆయన వచ్చినట్లుగా కారు ఆగింది. నూత న వధూవరులిద్దరూ కారు దిగి ఇంట్లోకి వస్తు న్నారు. నేను అక్కడ ఉండడం మంచిది కాదని గదిలోకి వెళ్ళాను. గీత, నేను వున్న గదిలోకే వచ్చి తలుపు లేసుకుని మంచం మీద పడుకుని రోదిం చసాగింది. నన్ను అన్యాయం చేసి, ఒంటరివాడ్ని చేసి పైగా ఈ ఏడుపులేమిటీ? గీతా నన్ను ఎందుకు అన్యాయం చేశావు? పెద్దగా అరిచాను. నా అరుపు కూడా గీతకు వినిపించలేదు.

ఆ ఫోటో ఎవరిదో? అని ముం దుకు వెళ్ళి చూసాను. ఆశ్చర్యం! అది నా ఫోటో నే! ఇంతలో తలుపు చప్పుడవటంతో గీత త లుపు తెరిచింది. వాళ్ళమ్మ! గీతతో వెళ్ళి స్నానం చేసిరా తల్లీ! బాధపడకు! ఏది ఎలా జరగాలో అలా జరుగుతోంది. దానికి మనమేం చేస్తాం! బాధప డకు తల్లీ, వెళ్ళి స్నానం చేసిరా! అంది. ఇక నాకు ఉండ బుద్ధికాక ఇంటికి బయలు దేరాను. ఈ విషయం సాయంత్రం తేల్చేద్దామనుకొని, దూ రం నుంచి మా ఇంటిని చూస్తుంటే ఏదో తేడా కనిపించింది. నిశ్శబ్దంగా, స్తబ్దుగా వున్న మా ఇంటిని చూసి ఏదో జరగరానిది జరిగి ఉంటుం దనిపించింది. ఇంట్లో ప్రవేశించగానే ఎదురుగా కనిపించిన దృశ్యం నన్ను వణికించింది. నిలు వెత్తు నా ఫోటోకి దండ వేసి ఉంది. నా ముఖాన బొట్టు, పాదల వద్ద దీపం వెలిగించి వున్నాయి. అమ్మా, నాన్న ఎవరి లోకంలో వాళ్ళు ఉన్నారు. అప్పుడు గుర్తుకు వచ్చింది నాకు. నేను వైజాగ్ నుంచి తిరిగి వచ్చేటప్పుడు జరిగిన రోడ్ యాక్సిడెంట్‌లో మరణించానని. ఇక ఈ లోకం లో గడపడాన్కి నీకు ఉన్న టైము అయిపో యింది. గీతకు సేఫ్టీ పీరియడ్ కాకపోవ డంతో ఆ రోజు రాత్రి చివరి క్షణాల్లో దూరంగా నెట్టిందన్న సంగతి నాకు తెలియకుండానే ఈ లోకం విడిచాను

# అద్భుత ప్రపంచం

## ప్రేమపుస్తకం

ప్రేమ గురించి రకరకాల నిర్వచనాలు, సామెతలు వున్నాయి. అలాగే ప్రేమమందిరా లుగా చాలామంది చాలా రకాల కట్టడాలు నిర్మిం చారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తాజ్ మహల్ కట్టడం వాటిల్లో ఒకటన్నది తెలియని వారు అరుదు. కానీ ప్రేమ మందిరాలుగా వెలిసిన అనేకరకాల కట్టడాల గురించి చాలా మందికి తెలియదు.

మార్గరెట్ టంకన్ అన్న ప్రేమజంట ఈ కార్యక్రమాన్ని తల పెట్టింది. ప్రపంచంలో ఎక్క డున్నాసరే అరుదైన ప్రేమమందిరాల వివరాలకి ఫోటోలతో సహా సేకరించి, గొప్ప పుస్తకం తయారుచేయాలన్న వీరి ప్రయత్నం.

రెండు దశాబ్దాలకు పైగా వీరీ ప్రయత్నంలో వున్నారు. వీరి ప్రయత్నం ఎప్పటికి పూర్తి అవు తుందో, ఎప్పటికి పుస్తకరూపం దాలుస్తుందో వీరే చెప్పలేకపోతున్నారు.

ప్రేమించడం వేరు, తమ ప్రేమికులు దూరమైతే వారి స్మరణలో జీవితాన్ని వెలిబుచ్చ టం వేరు. అసలైన ప్రేమకి రెండో దారే గీటు రాయి. అలా అని ఏ ప్రేయసీ ప్రియులు విడిపోవా లని మేం కోరుకోటం లేదు. కలిసి గడిపే మధు ర క్షణాలు ఎంత విలువైనవో ప్రతి ప్రేమ హృద యానికి మరింత బలంగా తెలియచెప్పటమే మా ధ్యేయం. అందుకే మా ఈ 'ప్రేమపుస్తకం' ప్రయత్నం అంటున్నారు ఈ జంట. 'అసలు మీకీ ఆలోచన ఎలా కలిగింది?' అన్న ప్రశ్నకి వివరణగా, డంకన్ మార్గరెట్ చెప్పిన వివరాలు ఇవి.

మేమిద్దరం గ్రిఫిత్ నగరంలో ఓ గుహ చూశాం. ఆ గుహ విచిత్రమైన ప్రేమమందిరం. మొదటి ప్రపంచ యుద్ధసమయంలో ప్రేయసికి దూరమైన వలేరియో పిచ్చివాడిలా పరిభ్రమి స్తూ భీకరమైన తుఫాన్‌లో చిక్కుకుని ఆ గుహ లో తలదాచుకున్నాడు. తుఫాన్ వెలిసినా ఆ గుహే అతని నివాసమైంది. తనదగ్గరున్న పరి మితమైన పనిముట్లతో ఆ గుహని తొలిచి తమ ప్రేమకి గుర్తుగా నిలిచే మందిరంలా మలిచాడు. ఇప్పుడు ఆ గుహ చాలామందికి విహార దర్శనీయ స్థలం.

ఆ గుహలోని ప్రశాంతత, నిర్మల ప్రేమ స్వరూపం మా మీద చెరగని ముద్రవేశాయి. అందుకే అనన్యమైన ప్రేమ మందిరాల వివరాలు సేకరించి ఒక చోట కూర్చాలని నిర్ణయించు కున్నాం.

ఈ ప్రేమజంట ప్రయత్నం ఎప్పటికీ పూర్త వుతుందో తెలియకపోయినా వాళ్ళిద్దరూ ఎంతో ఉత్సాహంగా తృప్తిగా వున్నారు. ప్రేమ గురించి వెతుకుతూ, ప్రేమగా బతుకుతున్నాం. మాకేం తక్కువ? అంటున్నారు.

ప్రేమ పార్కుల్లో, సముద్రతీరాల్లోనే కాదు గుహల్లో, అడవుల్లో కూడా వీరికి పుష్కలంగా లభించటం కొందరికి అద్భుతంగానే ఉంది.

— రావు.

